## ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఫిబ్రవరి 10 : పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించే సాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డుకు చెందిన వీరేశ్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య సాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌వోసీని బాధిత కుటుంబసభ్యులకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు.

ఎల్‌వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

## ఈవీఎంల పరిశీలన పూర్తి: వనపర్తి కలెక్టర్

గోదాం వద్ద ప్రజాప్రతినిధులతో వనపర్తికలె క్టర్‌తే జస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 10 : వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 5వతేదీ నుంచి ప్రారంభమైన ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం చేపట్టిన ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన పూర్తి చేసి గోదాముల్లో భద్రపర్చే క్రమంలో కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన విజయవంతంగా ముగిసిందన్నారు. ఫిబ్రవరి 5 తేదీ నుంచి 6రోజుల పాటు ఈసీఐఎల్ సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మొదటి స్థాయి పరిశీలన చేశామన్నారు. ఎఫ్ఎల్‌సీ పూర్తయ్యాక అన్ని ఈవీఎంలు గోదాంలో భద్రపర్చి అందులో నుంచి 15ఈవీఎంలు సిబ్బంది శిక్షణ, ప్రజలకు అవగాహన కల్పించేందుకు తీసుకుంటామని తెలిపారు. శిక్షణ కోసం తీసుకున్న ఈవీఎంలు కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంలో భద్రపర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ఉండవెల్లి, ఫిబ్రవరి 10: ఎన్‌హెచ్-44 పుల్లూరు టోల్‌ప్లాజలో ప్రాజెక్ట్ మేనేజర్ బాలగణేశ్ ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతపై వీధిప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వాడరాదని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాకరణ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సీఐ రవిబాబు, సేఫ్టీమేనేజర్ సురేశ్, నరేశ్, మల్లయ్య, దుర్గ, శ్రీధర్, టోల్‌ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

## ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ధరూర్, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల వార్షికోత్సవంతోపాటు ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇంటర్ జిల్లా విద్యాధికారి హృదయరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండ్ల నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్న ప్రతి విద్యార్థికి బంగారు పతకం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇంటర్ జిల్లా విద్యాధికారి హృదయరాజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్నఇ ంటర్‌జి ల్లాఅధి కారి హృదయ రాజు

## ఇసుక ట్రాక్టర్ల అనుమతులు పరిశీలన

వడ్డేపల్లి, ఫిబ్రవరి 10: తుంగభద్రానదినుంచి మైనింగ్ అనుమతితో ఇసుకను తరలిస్తున్న 40కి పైగా ట్రాక్టర్ల అనుమతులు, లైసెన్సులు, ఇన్సూరెన్స్‌ను శాంతినగర్ ఎస్సై సంతోష్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. లైసెన్సులు, ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ లేనివారికి జరిమానాలు వేశామని పేర్కొన్నారు. వారంలోగా సిద్ధం చేసుకోవాలని ఎస్సై తెలిపారు. నదినుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే బుడమొర్సు, తూర్పుగార్లపాడు ట్రాక్టర్ యజమానుల మధ్య ఇసుక రీచ్ విషయంలో వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఇసుక రీచ్ వివాదంతో రెండు గ్రామాల మధ్య గొడవలు జరిగేందుకు అవకాశముందని ప్రజలు అనుకుంటున్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210. NT-319436

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794


# 'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

● జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్నజో గుళాంబ గద్వాలకలె క్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 10 : జిల్లాలో పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాధికారులు, ఉపాధ్యాయులు, ప్రత్యేకాధికారులు సమిష్టిగా కృషిచేయాలని కలెక్టర్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, పర్యవేక్షణ తదితర అంశాలపై డీఈవో, ఎంఈవో, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు నెలరోజులకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదిలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా వారు చూస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండల, పాఠశాలల వారీగా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాజరు 50శాతం కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారో వారి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న పాఠశాలలు, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. గట్టు, కేటీదొడ్డి మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, జిల్లా విద్యాధికారి ఇందిర, జిల్లా స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలనుచేరు కోవాలి

● జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 10: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఎర్రవల్లి సరస్వతీ ఇటర్నేషనల్ స్కూల్లో 19వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ హాజరై మాట్లాడారు. జీవితంలో తల్లితండ్రుల విలువను పెంచుతూ, విద్యార్థులు కూడా పరిపూర్ణమైన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని, తానూ ఐపీఎస్ హోదా పొందానని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పుస్తకాలు చదవడం అలవర్చుకోవడంతో అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతిలో మెరిట్ సాధించిన పూర్వ విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, ఎంఈవో రాజు, పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్‌ఎం వెంకట్, మధులిక రెడ్డి, నందిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***నిందితులకు పడే శిక్ష శాతాన్ని పెంచాలి***

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 10 : ఆయా పోలీస్ స్టేషన్‌ల్లో కేసులు నమోదై కోర్టుల్లో ట్రయల్స్ నడుస్తున్న కేసుల్లో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు కోర్టు విధులు నిర్వహించే అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పాటు కోర్టు పీపీలతో శనివారం ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ఆయా పోలీస్ స్టేషన్లలో నడుస్తున్న కేసులపై ఆరా తీశారు.

***శ్రమిస్తేనే..ఫలితం సాధిస్తాం..***

కష్టపడి శ్రమిస్తే విజయాలను సాధిస్తామని, ఎలాంటి ఇబ్బంది వచ్చినా మధ్యలో వదిలి పెట్టకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని ఎస్పీ రితి రాజ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం ఆమె సందర్శించి విద్యార్థినులకు చదువులో రాణించేందుకు పలు సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ రవి, పీపీలు వినోదాచారి, త్రిపాఠి, లక్ష్మణ స్వామి, యుగేందర్, పోలీస్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధాయులు జహిరుద్దీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పూర్వ విద్యార్థులకుమె మెంటోలు బహూకరిస్తున్న ఎస్పీ రితిరాజ్

## టీజీసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 10 : తెలంగాణ గురుకుల కామన్ ప్రవేశ పరీక్షకు జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కో-ఆర్డినేటర్ రవీందర్ వెల్లడించారు. శనివారం ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 11కేంద్రాల్లో 3,777 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, 11కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు, 24 మందికి ఒక ఇన్విజిలేటర్ చొప్పున సిబ్బందిని నియమించామని వెల్లడించారు. పరీక్ష ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని, ఉదయం 9గంటలకే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారని తెలిపారు. మదనాపురం, కొత్తకోట, పెబ్బేరు, వనపర్తి, గోపాల్‌పేట ఒకటి చొప్పున మొత్తం 11కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో రాణించాలి

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం యాదవరెడ్డి

ధరూర్, ఫిబ్రవరి 10 : జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభచాటి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని హెచ్‌ఎం యాదవరెడ్డి అన్నారు. మండలంలోని రేవులపల్లి జెన్‌కో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు హర్షరెడ్డి, వినూత్న, అక్షయ్ ఈ నెల 16వ తేదీన గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్ 600 మీటర్ల పరుగుపందెం పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను ఉపాధ్యాయులు, జెన్‌కో ప్లాంట్ హెడ్ రామసుబ్బారెడ్డి, జీఆర్‌కే ప్రసాద్, పీఈటీ రవి అభినందించారు.

## ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

పెబ్బేరు, ఫిబ్రవరి 10 : పెబ్బేరులోని పలు దుకాణాల్లో విక్రయిస్తున్న పదార్థాలను శనివారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పరిశీలించారు. జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నీలిమ ఆధ్వర్యంలో ఈ తనిఖీ చేశారు. కలుషిత పదార్థాలు, వస్తువులను విక్రయిస్తుండటంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్న ఫిర్యాదులు మేరకు దాడులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. పలు బేకరీలు, కిరాణ షాపుల్లో ఆమె తనిఖీలు చేపట్టారు. ఆయా షాపుల్లో దృష్టికి వచ్చిన ఏడు రకాల వస్తువుల శాంపిళ్లను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నట్లు ఆమె చెప్పారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పాన్‌గల్, ఫిబ్రవరి 10 : పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పాన్‌గల్, వీపన్‌గండ్ల, చిన్నంబావి మండలాల ఇంగ్లిష్ సబ్జెక్టు ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల నిర్వహణపై పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ చేపట్టారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామానా పారిశుధ్య పనులు

అయిజ, ఫిబ్రవరి 10: మండలంలోని గ్రామగ్రామాన పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఈనెల 15వరకు పల్లెల్లో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించడంతో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులు వీధులు, డ్రైనేజీలను శుభ్రపరుస్తున్నారు. శనివారం మండలంలోని ఉత్తనూర్, భూంపురం, టీటీదొడ్డి, మూగోనిపల్లి, సింధనూర్, కుటుకనూర్, పులికల్, మేడికొండ, ఉప్పల తదితర గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా వీధులను ఊడ్చి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించారు. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారులు కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చలో నల్లగొండ పోస్టర్ విడుదల

కొత్తకోట/మదనాపురం, ఫిబ్రవరి 10 : కృష్ణా జలాల తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ కేంద్రానికి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 13న నల్లగొండలో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని చౌరస్తాలో చలో నల్లగొండ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పరిధిలోకి తేచ్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు గుంతమౌనిక, పద్మావతి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ప్రశాంత్, బాలకృష్ణ, బాబురెడ్డి, నాగన్నసాగర్, ఖాజామైనొద్దీన్, తిరుపతయ్య, అయ్యన్న, కిరణ్, వికాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాములుయాదవ్, రాజు, రాము, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

పోస్టర్‌నువిడు దలచేస్తున్న బీఆర్ఎస్ నేతలు

## తెలంగాణ ప్రజా గాయకుడికి నివాళి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 10: తెలంగాణ ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు ప్రభాకరన్న వర్ధంతి సందర్భంగా శనివారం బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి ప్రజాసంఘాలు, అమరవీరుల కుటుంబాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎర్రవల్లి చౌరస్తాలో నినాదాలు చేస్తూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కావలి మణ్యం, రవి, భీమేశ్వర్ రెడ్డి, రాగన్న, పెద్దలక్ష్మన్న, అనిల్‌కుమార్, దశరథంసాగర్, తిమ్మన్న, గోవర్ధన్, రాముడు, ప్రభుదాసు, బీసన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

## చదువుల్లో పది కీలకం: ఎంపీపీ

గట్టు, ఫిబ్రవరి 10 : చదువుల్లో పదో తరగతి కీలకమని ఎంపీపీ విజయ్‌కుమార్ స్పష్టంచేశారు. బోయలగూడెంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ఆయన 'ముఖాముఖి' కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ మేకల సుమతితో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాలలోని మౌలిక వసతుల లేమిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వారికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీపీ పది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమాంసాబ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ అంగడి బస్వరాజు, పీఎస్ గోపాల్‌నాయక్, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులతోఎం పీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ

## ఘనంగా స్వయంపాలన

వీపనగండ్ల, ఫిబ్రవరి 10 : మండలంలోని కల్వరాల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఎంఈవోగా రాధిక, హెచ్‌ఎంగా కార్తీక్, ఉపాధ్యాయులుగా మరో 14 మంది వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, వరలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.


ఉపాధ్యాయులైన విద్యార్థులు

## 'మహాలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

అయిజ, ఫిబ్రవరి 10: మండలంలోని రాజాపురంలో ప్రజాపాలనలో స్వీకరించిన మహాలక్ష్మి పథకం దరఖాస్తులను ఎంపీడీవో సాయిప్రకాశ్ శనివారం పరిశీలించారు. గ్రామంలో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులు అసంపూర్తిగా ఉండడంతో పెండింగ్‌లో ఉంచారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారుల వివరాలను మహాలక్ష్మి పథకంలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## గ్యాస్ పథకంపై ఇంటింటి పరిశీలన

ఆత్మకూరు, ఫిబ్రవరి 10: ప్రజాపాలన దరఖాస్తులపై మున్సిపాలిటీ పరిధిలో విచారణ చేస్తున్నట్లు కమిషనర్ నాగరాజు తెలిపారు. చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వెళ్లి గ్యాస్ ఐడీ నంబర్, ఆధార్, రేషన్, గ్యాస్ కనెక్షన్‌కు అనుసంధానించిన ఫోన్ నెంబర్ వంటి వివరాలను పరిశీలిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తున్నట్లు, వివరాలను పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

## ప్యాడ్లు, పెన్నులు అందజేత

కొత్తకోట, ఫిబ్రవరి 10 : పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో జేఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదో తరగతిలో గురుకుల ప్రవేశం పరీక్ష కోసం 20మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఆదివారం నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్షలో పాల్గొనే విద్యార్థులకు కోఆప్షన్ సభ్యులు మిషేక్ శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే విద్య

● సెక్టోరియల్ అధికారి యుగంధర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 10: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రతి శనివారం ఇంటి వద్దనే విద్యను అందిస్తున్నామని జిల్లా సెక్టోరియల్ అధికారి యుగంధర్ అన్నారు. భవిత కేంద్రాల్లో విద్యతోపాటు అనేక రకాల నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ,ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన విద్యార్థులకు వీల్ చైర్స్, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, సంక కర్రలు తదితర ఉచిత ఉపకరణాలను అందజేయడంతోపాటు వారి వెంట తల్లిదండ్రులకు నెలకు రూ.550 రవాణా భత్యంతోపాటు స్కాలర్‌షిప్ రూ.200 విద్యార్థులకు అందిస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ ఉదయ్ ఉన్నారు.


ఇంటి వద్దేవిద్య నందిస్తున్న సెక్టోరియల్అధి కారి

## వనపర్తి అదనపు కలెక్టర్ బదిలీ

తిరుపతిరావు

వనపర్తి, ఫిబ్రవరి 10 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వనపర్తి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.తిరుపతిరావు బదిలీ అయినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. రెవెన్యూ కలెక్టర్ స్థానంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మహ్మద్ ఆసద్దుల పోస్టింగ్ కానున్నారు. ప్రస్తుత రెవెన్యూ కలెక్టర్‌ను ప్రభుత్వ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అటాచ్‌మెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## అదనపు కలెక్టర్‌కు స్థాన చలనం

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 10 : అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న చీర్ల శ్రీనివాస్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెంకటేశ్వర్లును జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా నియమించారు. అలాగే జిల్లాలో స్పెషల్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంను అచ్చంపేట ఆర్డీవోగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో టీ శ్రీనివాసరావును స్పెషల్ అదనపు కలెక్టర్‌గా నియమించారు. బదిలీ అయి న అధికారులు ఈ రెండు, మూడు రోజుల్లో విధుల్లో చేరే అవకాశం ఉందని కలెక్టరేట్ వర్గాలు తెలిపాయి.

## పీవీకి 'భారతరత్న'పై హర్షం

ఆత్మకూరు, ఫిబ్రవరి 10: మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పీవీకి భారతరత్న కోసం కృషి చేశారని, గతంలో ఎన్నోసార్లు విన్నవించిన పరిస్థితుల్లోనే మోదీ సర్కారు పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించిందన్నారు. పీవీకి భారతరత్న వరించడం తెలంగాణకు అత్యున్నత గౌరవమన్నారు. ఆయన మీదున్న అభిమానంతోనే కేసీఆర్ పీవీ కూతురు వాణీదేవికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించారన్నారు. పీవీకి భారతరత్న రావడంతో తెలంగాణకు మరింత ఖ్యాతి వచ్చిందన్నారు. బహుబాషా కోవిదుడికి దక్కిన గౌరవానికి తెలంగాణ మొత్తం హర్షించదగ్గ విషయమన్నారు.

## వ్యక్తికి రిమాండ్

కొత్తకోట,ఫిబ్రవరి10 : మద్యం మత్తులో కారుతో బీభత్సం సృష్టించి ఒకరి మృతికి కారణమైన సతీశ్‌రెడ్డిని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో కారుతో ఢీకొట్టగా గొల్ల నర్సింహులు మృతిచెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ విషయంపై అతడిని అరెస్టు చేసి ఆత్మకూర్ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి మృతి

అలంపూర్, ఫిబ్రవరి 10: పట్టణానికి చెందిన ప్రసాద్ (35) కుటుంబ సమస్యలతో శుక్రవారం ఉరేసుకుని మృతిచెందినట్టు ఎస్సై నాగరాజు తెలిపారు. మృతుడి సోదరులు చిట్టిబాబు, దావీదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. ప్రసాద్ మృతికి భార్య సుగుణమ్మనే కారణమని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు.

## స్థల వివాదం: పాక్షికంగా తొలగింపు

ఉండవెల్లి, ఫిబ్రవరి 10: 44వ జాతీయ రహదారి పుల్లూరు టోల్‌గేట్ వద్ద 9సెంట్ల భూమిని నేషనల్ ఆథారిటీ అధికారులు 2003లో సదురు యజమానికి డబ్బులు చెల్లించినట్లు ఆధారాలతో అక్కడికి చేరుకొని నిర్మించిన దుకాణాలను రెవెన్యూ, పోలీసుల సమక్షంలో జేసీబీ సహాయంతో పాక్షికంగా తొలగించారు. ఆ స్థలం మాపేరుపై రిజిస్ట్రేషన్ అయి ఉన్నదని.. సదరు యజమాని అధికారులకు చూపించడంతో తొలగింపు పనులు నిలిపివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నేషనల్ ఆథారిటీ అధికారుల ఫిర్యాదు మేరకు తొలగింపు పనులు చేపట్టినట్లు చెప్పారు. 448 సర్వే నెంబర్‌లో నేషనల్ ఆథారిటీకి 9సెంట్ల స్థలం ఉన్నట్లు సర్వే చేయడంతో ఇతరులు దుకాణాలు నిర్మించడంగా పాక్షికంగా తొలగింపు పనులు చేసినట్లు పేర్కొన్నారు.

## నేటి నుంచి చౌడేశ్వరి జాతర

పెబ్బేరు, ఫిబ్రవరి 10 : పెబ్బేరు పట్టణం చౌడేశ్వరీ దేవి ఉత్సవాలకు ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న చౌడేశ్వరీ దేవి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమైనప్పటికీ..ప్రధాన ఘట్టమైన జాతర ఆదివారం నుంచి మొదలు కానున్నది. శనివారం చౌడేశ్వరీ దేవి గంగా స్నానం అనంతరం అర్ధరాత్రి నుంచి పల్లకీ సేవ మొదలై ఆదివారం ఉదయం వరకు కొనసాగుతుంది. సోమవారం రాత్రి వరకు అమ్మవారు స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉండే చిన్న చౌడేశ్వరీ దేవి గుడి దగ్గర భక్తులకు దర్శనమిస్తారు. పట్టణమంతా విద్యుద్దీపాలతో అలంకరించారు.

***వివిధ రకాల పోటీలు***

ఉత్సవాల సందర్భంగా పట్టణంలో పలు రకాల పోటీలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే క్రికెట్, వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు వచ్చి బహుమతులు ప్రదానం చేశారు. శనివారం రాత్రి స్థానిక హైస్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున డ్యాన్స్ పోటీలు, రైతు భవనం వద్ద సరస్వతి కళాసమితీ వారి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పల్లకీ సేవ సందర్భంగా కోలాటాలు, బొడ్డెమ్మలు, బోనాల ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి కోరారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

కేటీదొడ్డి, ఫిబ్రవరి 10 : అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌పై కేటీదొడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం మండల కేంద్రంలో శనివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఓ టిప్పర్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో ఇసుక ఉండటంతో డ్రైవర్ బోయ శాంతన్నను విచారించారు. గోనుపాడు గ్రామానికి చెందిన ముష్టి శివన్న ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో టిప్పర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అయిజ ఎస్సైగా నరేశ్

అయిజ, ఫిబ్రవరి 10: అయిజ ఎస్సైగా నరేశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన నరేశ్‌కుమార్ మహబూబ్‌నగర్ వీఆర్‌కు బదిలీ కాగా, అమ్రాబాద్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నరేశ్ బదిలీపై అయిజకు వచ్చారు.